విషయము నెం. 696 P.85

టెండరు ఆమోదము రాటిఫికేషను కొరకు - విశాఖపట్టణము నందలి ముడసర్లోవ/ముసలవానిపాలెం లేఅవుటు నందు తిరుమల తిరుపతి దేవస్థానము కళ్యాణ మండపము నిర్మించుట.

....

ఎజెండానోటు:

తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డు తీర్మానము నెంబరు 85, తే.23-4-88 ప్రకారం రూ.30.00 లక్షలు పై కళ్యాణమండపము కట్టుట కొరకు మంజూరు చేసియుండిరి. పై పనిని డిపాజిట్ పనిగా నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం వారిచే నిర్మింప చేయుట కొరకు తీర్మానించినారు. పై పని చేయుటకు రూ.32.50 లక్షలుకు ఛీఫ్ ఇంజనీర్, టి.టి.డి.వారు సాంకేతిక పరంగా శాంక్షను ఇచ్చినారు.

సదరు పనికి ఈ ఆఫీసు నోటీసు నెంబరు.19/ఇ.ఇ.1/ఉడా/88-89/డిటి/హెచ్.డి/ తేదీ.22-12-88లో టెండర్లు స్వీకరించుటకు తే.31-1-89ది నిర్ణయించి పేపర్లలో ప్రకటించుట జరిగినది. సదరు టెండరుకు 11 మంది కాంట్రాక్టరులు ధరఖాస్తు చేయగా, ముగ్గురు కాంట్రాక్టర్లు మాత్రమే తే.31-1-89న టెండరు పత్రములు దాఖలు చేసియుండిరి. టెండరు వివరములు ఈ క్రింద నుదహరించటమైనది.

| వరుస సంఖ్య | కాంట్రాక్టరు పేరు | ఎస్టిమేటు విలువ | టెండరు విలువ | టెండరు శాతము |
|---|---|---|---|---|
| | | రూ. | రూ. | |
| 1) | శ్రీ కె.యస్.ఆర్.ఆంజనేయరాజు. | 30,29,774-20 | 41,68,065-60 | 37.57 శాతం ఎక్కువ. |
| 2) | ఇంటర్ కాంటినెంటల్ కనస్ట్రక్షన్సు. | -డిటో- | 40,57,143-40 | 33.909 శాతం ఎక్కువ. |
| 3) | శ్రీ సి.బాపిరాజు. | -డిటో- | 38,46,867-70 | 26.968 శాతం ఎక్కువ. |

తక్కువ టెండరుదారుడైన శ్రీ సి.బాపిరాజుగారి టెండరును నాలుగుసార్లు టెండరు రేట్లు తగ్గించుటకొరకై పిలిచినాము. చివరసారిగా శ్రీ సి.బాపిరాజుగారి టెండరు విలువ రూ.35,90,293-40 (ఎస్టిమేటు విలువ రూ.30,29,774-20) లేక 18.50 శాతం ఎస్టిమేటు కాంట్రాక్టు విలువ కంటె ఎక్కువ వచ్చినది.

శ్రీ సి.బాపిరాజుగారు చివరసారి టెండరు రేట్లు తగ్గించిన విలువ రూ.35,90,293-40 లకు లేక 18.50 శాతం ఎస్టిమేటు కాంట్రాక్టు విలువ కంటె ఎక్కువకు వచ్చిన టెండరును ఉపాధ్యక్షులు, నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్టణమువారు తే.3-3-89న ఆమోదించిరి.

పై విషయమును నగరాభివృద్ధి సంస్థ ముందు ఖరారు చేయుటకుగాను కోరడమైనది.

33. 696 Ratified

[signature]
26/3/89.